


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | బుధవారం 22, జులై 2026 | సంపుటి :1 సంచిక : 198 | పేజీలు : 8 , వెల.2.00



## ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారు..

### విద్యార్థులపై దాడి అమానుషం: రాహుల్ గాంధీ

ఢిల్లీలో సీజేపీ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను కాంగ్రెస్ అగ్రనాయకుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖండించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగంలో గాయపడిన విద్యార్థులను రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కలిసి పరామర్శించనున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య గురించి ప్రధాని మోదీ ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమన్నారు.

వార్త 2లో


### విద్యార్థుల భవిష్యత్తుకు

# ఎలాంటి నష్టం జరగనివ్వబోం

- లీక్ కారకులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్నాం
- నిందితులను జైల్లో పెట్టాం
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు
- విద్యార్థులకు నష్టం కలగకుండా రీనీట్ నిర్వహించాం
- నీట్ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం
- ప్రధాని మోదీ

**నీట్ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ లీక్ కారకులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్నామని, నిందితులను జైల్లో పెట్టామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు నష్టం కలగకుండా రీనీట్ నిర్వహించామని తెలిపారు. ఈరోజు(మంగళవారం) ఢిల్లీలో ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం నిర్వహించారు.**

ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడారు. నీట్ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో ప్రధాని మోదీతో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ అంశం వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టిందని తెలిపారు.






2 లో..



### ఢిల్లీలో అగ్నిప్రమాదం...

## ముగ్గురి మృతి

ఢిల్లీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బీకేదత్ కాలనీలోని ఓ నివాస గృహంలో ఈరోజు(మంగళవారం) అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి చెందారు.

2



### సుప్రీంకోర్టును ఆశ్రయించిన

## శివసేన (యూబీటీ)

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయంపై సుప్రీంకోర్టును ఉద్ధవ్ వర్గం ఆశ్రయించింది. షిండే వర్గంలో ఆరుగురు లోక్‌సభ ఎంపీల విలీనానికి లోక్‌సభ స్పీకర్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

2



### 'ఒకరిపైనే చర్యలు

## సరికాదు'..

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి అంశంపై మాజీ సీబీఐ డైరెక్టర్, రిటైర్డ్ ఐపీఎస్ నాగేశ్వరరావు స్పందించారు. ఉదయ్ కృష్ణారెడ్డికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

2




### బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే

## వదిలిపెట్టం.. కేటీఆర్ వార్నింగ్

2

బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారిని వదిలిపెట్టేది లేదని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నవారిని ఒక్కరిని కూడా వదలమని ఆయన స్పష్టం చేశారు. అతి చేస్తున్న అధికారులు. రిటైర్డ్ అయినా తర్వాత కూడా గుంజుకొచ్చి ప్రజల ముందు నిలబెడతామని అన్నారు. బీఆర్ఎస్ నాయకులను క్షోభ పెడితే వదిలిపెట్టమని పేర్కొన్నారు.

### వైభవంగా ఎల్లమ్మ

## తల్లి కల్యాణం..

**జోగినిలకు ప్రాముఖ్యం: మంత్రి కొండా సురేఖ**



2

బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. దర్శనాలు, వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

### సీజేపీ ఆందోళనలు.. విద్యార్థులతో

# చర్చలకు కేంద్రం సిద్ధం!

నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో లోపాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం చేపట్టిన 'చలో పార్లమెంట్' యాత్ర ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో సీజేపీ ఆందోళనకు శాంతియుత పరిష్కారం చూపే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థి ప్రతినిధులతో చర్చలకు సిద్ధమని కేంద్రం ప్రకటించినట్లు సమాచారం. ఈ సమస్యలకు చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

2



### ఆ ఘటనకు బాధ్యత వహిస్తూ అమిత్ షా

## రాజీనామా చేయాలి: ఎంపీ చామల

2



# విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం జరగనివ్వబోం

లీక్ కారకులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్నాం

నిందితులను జైల్లో పెట్టాం

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు

విద్యార్థులకు నష్టం కలగకుండా రీనీట్ నిర్వహించాం

నీట్ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం

ప్రధాని మోదీ



ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నీట్ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ లీక్ కారకులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్నామని, నిందితులను జైల్లో పెట్టామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు నష్టం కలగకుండా రీనీట్ నిర్వహించామని తెలిపారు. ఈరోజు(మంగళవారం) ఢిల్లీలో ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడారు. నీట్ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో ప్రధాని మోదీతో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ అంశం వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే 13 మందిని అరెస్టు చేసి జైలుకు పంపించినట్లు చెప్పుకొచ్చారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నీట్ పున:పరీక్ష నిర్వహణకు ప్రాధాన్యం ఇచ్చామని, ఈ ఫలితాలను కూడా ఆలస్యం లేకుండా ప్రకటించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చర్యలు అవసరమని ప్రధాని మోదీ సూచించారని కిరణ్ రిజిజు వెల్లడించారు. పేపర్ లీక్‌లను పూర్తిగా అణచివేయడానికి, నిందితులకు కఠిన శిక్షలు పడేలా దేశంలోని ప్రముఖ న్యాయవాదులను నియమించాలని ప్రధాని సూచించారని తెలిపారు. అదేవిధంగా ఎన్డీఏ సమావేశంలో దేశ ఆర్థిక పురోగతి, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఫీూలు), ప్రభుత్వ విజయాలపై కూడా ప్రధాని సమీక్షించారని తెలిపారు. వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాల్లో రైతుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రధాని హామీ ఇచ్చారని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మాత్రమే ప్రతి ఒప్పందాన్ని రూపొందిస్తున్నామని, వారి ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ప్రధాని మోదీ స్పష్టం చేశారని కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

## ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారు..

### విద్యార్థులపై దాడి అమానుషం: రాహుల్ గాంధీ

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఢిల్లీలో సీజేపీ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను కాంగ్రెస్ అగ్రనాయకుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖండించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగంలో గాయపడిన విద్యార్థులను రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కలిసి పరామర్శించనున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది.పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య గురించి ప్రధాని మోదీ ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. విద్యార్థులపై జరిగిన ఘటనకు ప్రధాని క్షమాపణ చెప్పాలని, ఇలాంటి చర్యలు వెంటనే ఆగాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు రాహుల్ గాంధీ సహా ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి ఈ ఘటనపై అత్యవసర చర్చ నిర్వహించాలని కోరారు,.పోలీసు చర్యలో గాయపడిన విద్యార్థులు చికిత్స పొందుతున్న రామ్ మనోహర్ లోహియా (=మీా) ఆసుపత్రికి రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వెళ్లి వారిని పరామర్శించనున్నారు. విద్యార్థుల గొంతును అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ సహించబోదని రాహుల్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల వ్యవస్థలో నెలకొన్న సంక్షోభం, పోలీసు చర్యపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సోమవారం జరిగిన సీజేపీ మార్చ్ సందర్భంగా వేలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో 100 మందికి పైగా పోలీసులు, 60 మందికి పైగా నిరసనకారులు గాయపడినట్లు అధికారులు తెలిపారు.

## ఢిల్లీలో అగ్నిప్రమాదం... ముగ్గురి మృతి

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఢిల్లీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బీకేదత్ కాలనీలోని ఓ నివాస గృహంలో ఈరోజు(మంగళవారం) అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే ఇంట్లో చిక్కుకున్న మహిళ, ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగింది, షార్ట్ సర్క్యూట్ కారణమా.? లేదా ఇతర కారణాలున్నాయా.? అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన సమయంలో ఇంట్లో మరెవరైనా ఉన్నారా.? అనే విషయాన్ని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ దుర్ఘటనపై స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన శివసేన (యూబీటీ)

ఢిల్లీ,అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

): లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయంపై సుప్రీంకోర్టును ఉద్ధవ్ వర్గం ఆశ్రయించింది. షిండే వర్గంలో ఆరుగురు లోక్‌సభ ఎంపీల విలీనానికి లోక్‌సభ స్పీకర్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అత్యవసర పిటిషన్‌ను ఉద్ధవ్ ఠాక్రే వర్గం వేసింది. ఉద్ధవ్ వర్గం పిటిషన్‌ను విచారించేందుకు సమ్మతిని పరిశీలిస్తామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వెల్లడించింది.ఈ విలీనాన్ని ఆమోదిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఉద్ధవ్ వర్గం విజ్ఞప్తి చేసింది. లోక్‌సభ వర్షాకాల సమావేశాలకు ముందే ఎంపీల విలీనానికి స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపారు. ఎంపీల విలీనంతో లోక్‌సభలో 13 మందికి షిండే వర్గం శివసేన బలం పెరిగింది. కేవలం మూడు స్థానాలకు ఉద్ధవ్ ఠాక్రే (ఖడీు) పార్టీ ఎంపీల సంఖ్య పడిపోయింది. ఎవరికి వ్యతిరేకంగా గెలిచారో వారితోనే విలీనమవడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టులో ఉద్ధవ్ వర్గం వాదనలు వినిపించింది.

## 'ఒకరిపైనే చర్యలు సరికాదు'..

### ట్రైనీ ఐపీఎస్ అంశంపై మాజీ సీబీఐ డైరెక్టర్ నాగేశ్వరరావు

హైదరాబాద్,

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి అంశంపై మాజీ సీబీఐ డైరెక్టర్, రిటైర్డ్ ఐపీఎస్ నాగేశ్వరరావు స్పందించారు. ఉదయ్ కృష్ణారెడ్డికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రేమ సంబంధం విఫలమైతే దానిని క్రిమినల్ కేసుగా మార్చొద్దని సూచించారు. నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే ఉదయ్ కృష్ణారెడ్డిని సస్పెన్షన్ చేయడం.. ప్రశ్నలు లేవనెత్తేలా ఉందన్నారు.పరస్పర అంగీకారంతో సంబంధం ఉంటే ఇద్దరికీ సమానంగా క్రమశిక్షణా చర్యలు ఉండాలని రిటైర్డ్ ఐపీఎస్ వ్యాఖ్యానించారు. ఒకరిపై మాత్రమే చర్యలు తీసుకోవడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఉదయ్ కృష్ణారెడ్డి సస్పెన్షన్‌ను పునఃసమీక్షించాలని కేంద్ర హోంశాఖకు విజ్ఞప్తి చేశారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఉదయ్‌కు శిక్షణ కొనసాగించే అవకాశం ఇవ్వాలన్నారు. నిష్పాక్షిక దర్యాప్తు జరిగేలా చూడాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్, తెలంగాణ డీజీపీకి విజ్ఞప్తి చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ జోక్యం చేసుకోవాలన్నారు. కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకూ ఎదిగిన ఉదయ్ ప్రయాణం వేలాది యువతకు స్ఫూర్తిదాయకమని ఎక్స్‌లో మాజీ సీబీఐ డైరెక్టర్ నాగేశ్వరరావు పోస్ట్ చేశారు.





## బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే వదిలిపెట్టం.. కేటీఆర్ వార్నింగ్

మంచిర్యాల, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారిని వదిలిపెట్టేది లేదని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నవారిని ఒక్కరిని కూడా వదలమని ఆయన స్పష్టం చేశారు. అతి చేస్తున్న అధికారులు. రిటైర్డ్ అయినా తర్వాత కూడా గుంజుకొచ్చి ప్రజల ముందు నిలబెడతామని అన్నారు. బీఆర్ఎస్ నాయకులను క్షోభ పెడితే వదిలిపెట్టమని పేర్కొన్నారు. తాను కేసీఆర్‌లా మంచోడిని కాదని, ఇకనైనా పద్ధతి మార్చుకోవాలంటూ మంచిర్యాల ఎమ్మెల్యేకు ఆయన హితవు పలికారు. మంగళవారం మంచిర్యాలలో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరువు రావొద్దనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని గుర్తు చేశారు. 31 నెలలుగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేయలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయాల్సిన ఎల్ అండ్ టీ సంస్థను కూడా బెదిరించారని ఆరోపించారు. గోదావరి నది ఏపీకి తరలుతోంది.. అక్కడ పట్టిసీమ పారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలిసింది రెండేనని.. ఒకటి ఓట్లు, రెండోది తిట్లు అని వ్యంగ్యంగా అన్నారు. ఏం జాతి మీది అని సీఎం రేవంత్ రెడ్డి తరచూ అంటున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో ఉన్నవి రెండే జాతులని వివరించారు. ఒకటి తెలంగాణను ప్రేమించే జాతి.. రెండోది ద్వేషించే జాతి అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## వైభవంగా ఎల్లమ్మ తల్లి కల్యాణం..

### జోగినిలకు ప్రాముఖ్యం: మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,

బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. దర్శనాలు, వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు.జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయి: మంత్రి పొన్నం

మహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరఫున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర మీద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## ఆ ఘటనకు బాధ్యత వహిస్తూ అమిత్ షా రాజీనామా చేయాలి: ఎంపీ చామల

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

: పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు ప్రస్తావించిన అంశాలపై కేంద్రం ఎందుకు సమాధానం చెప్పట్లేదని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఈరోజు (మంగళవారం) ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీజేపీ పార్టీ మద్దతుదారు, కార్యకర్తలను కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడారు. నిన్న సీజేపీ కార్యకర్తలపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేశారని అన్నారు. ఈ ఘటనలో పలువురు సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయని వెల్లడించారు.

**ధర్మేంద్ర ప్రధాన్‌ని ఎందుకు కాపాడుతున్నారు..**

ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో సీజేపీ కార్యకర్తలను రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో కలిసి పరామర్శించినట్లు ఎంపీ చామల చెప్పుకొచ్చారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు.

**ప్రజా సమస్యలను మోదీ పరిష్కరించాలి..**

ధర్మేంద్ర ప్రధాన్‌తో ఎందుకు రాజీనామా చేయించట్లేదని ఎంపీ చామల నిలదీశారు. ప్రధాని మోదీని మూడోసారి ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను మోదీ పరిష్కరించే దిశగా ఎందుకు ముందుకు పోవట్లేదని నిలదీశారు. రైతులు హరియాణాలో ఆందోళన చేస్తున్నారని, వారిని ఎందుకు అడ్డుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

## సీజేపీ ఆందోళనలు.. విద్యార్థులతో చర్చలకు కేంద్రం సిద్ధం!

న్యూఢిల్లీ,

నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో లోపాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం చేపట్టిన 'చలో పార్లమెంట్' యాత్ర ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో సీజేపీ ఆందోళనకు శాంతియుత పరిష్కారం చూపే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థి ప్రతినిధులతో చర్చలకు సిద్ధమని కేంద్రం ప్రకటించినట్లు సమాచారం. ఈ సమస్యలకు చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అందుకోసం ఆ దిశగా చర్యలు చేపట్టింది. విద్య మంత్రిత్వ శాఖ లేదా ఉన్నతాధికారుల స్థాయిలో విద్యార్థులతో సమావేశం నిర్వహించే ఆస్కారం ఉందని తెలుస్తోంది. దీంతో నీట్ నిర్వహించే చీూా పరీక్షా వ్యవస్థలో పారదర్శకతతో పాటు సంస్కరణల దిశగా ముందడుగు పడనుంది. సోమవారం చలో పార్లమెంట్ యాత్రలో విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని మంగళవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డా పరామర్శించారు. అనంతరం విద్యార్థులతో కేంద్రం చర్చలకు సుముఖంగా ఉందనే ప్రచారం ప్రారంభమైంది.నీట్ ప్రశ్నపత్రం లీక్, పోటీ పరీక్షల్లో అవకతవకలతో పాటు పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థి లోకం భగ్గుమంది. దీంతో జాతీయ స్థాయిలో విద్యార్థుల నిరసనలు, నిరాహార దీక్షలు ఉధృతమయ్యాయి. దాంతో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి 'చర్చల కోసం తలుపులు తెరిచే ఉన్నాయని' కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మరో వైపు ఈ అంశంపై ప్రధాని మోదీకి విద్యావేత్తలతో పాటు సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ లేఖ రాసిన సంగతి తెలిసిందే.ఇంకోవైపు నీట్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని మోదీ తొలిసారి స్పందించారు. మంగళవారం న్యూఢిల్లీలో మంగళ్ మిలన్ పేరిట ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ ఘోర పాపమని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకూడదని స్పష్టం చేశారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ పేపర్ లీకులను నిం జాతీయ బాధ్యత అని ప్రధాని మోదీ తెలిపారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సీజేపీ ప్రతినిధులు సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తమ 3 ప్రధాన డిమాండ్లతో కూడిన లేఖను కేంద్రమంత్రికి వారు అందజేసిన విషయం విదితమే. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తన ఎక్స్ వేదికగా వివరించిన సంగతి తెలిసిందే.

# ఆపదలో అండగా... ఆర్టీసీ ఒకే కుటుంబం..!

**కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి రూ. 90.85 లక్షల ఆర్థిక సాయం**

**ఉద్యోగులంతా కలసి సమీకరించిన ధనం చెక్కు రూపంలో అప్పగింత**

**కార్మికుల కృషిని అభినందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్,**

టీజీఎస్ ఆర్టీసీ కేవలం ఒక రవాణా సంస్థ మాత్రమే కాదని... వేలది మంది ఉద్యోగుల ఉమ్మడి కుటుంబమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులు 'చేయూత' కార్యక్రమం ద్వారా స్వచ్ఛందంగా సేకరించిన రూ. 90,85,500 తొంభై లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల రూపాయల భారీ ఆర్థిక సహాయ చెక్కును సోమవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శంకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ వై.నాగిరెడ్డి ల చేతుల మీదుగా దివంగత డ్రైవర్ సతీమణి హేమలత, కుమారుడు హేమంత్, కుమార్తె షాలినిలకు ఈ చెక్కును అందజేసి సంస్థ తరపున పూర్తి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికుల కోసం ప్రాణత్యాగం చేసిన దివంగత కోల శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులందరూ అండగా నిలవడం వారి మానవత్వానికి నిదర్శనమన్నారు. శంకర్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో అర్ధరాత్రి వేళ స్వయంగా వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అందులో భాగంగానే దివంగత శంకర్ కుమారుడు హేమంత్‌కు ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తున్నామని, అలాగే ఆ కుటుంబానికి ఇల్లు కూడా మంజూరు చేశామని ప్రకటించారు. గత ప్రభుత్వాల కాలంలో ఆర్టీసీ కార్మిక సంఘాలను ఎత్తివేసి, నిరంకుశంగా వ్యవహరించారని మంత్రి విమర్శించారు. అయితే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీలోని ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి ప్రభుత్వం నెలకు రూ. 300 కోట్లు ఆర్టీసీకి విడుదల చేస్తోందని, ఈ పథకం వల్ల పనిభారం పెరిగినప్పటికీ సిబ్బంది ఎంతో కష్టపడి విజయవంతం చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా రాఖీ పౌర్ణమి వంటి పండుగ రోజుల్లోనూ మహిళా ప్రయాణికుల కోసం కార్మికులు తమ సోదరులకు రాఖీ కట్టి మరీ విధులు నిర్వహించడం వారి నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు. కార్మికుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రూ. 6 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ఆర్టీసీ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో సహా ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని మంత్రి స్పష్టం చేశారు. రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల సౌలభ్యం, కార్మికుల సంక్షేమం అనే మూడు ప్రధాన అంశాల ఆధారంగా సంస్థను ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్మిక సంఘాల ఎన్నికల అనంతరం నలుగురు మంత్రులు, అధికారుల కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు ఆర్టీసీ విలీన ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే క్యూర్ ఏరియా పరిధిలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మిస్తామని, గ్రామాల నుండి రాజధాని వరకు కొత్త రూట్లలో బస్సులు నడుపుతూ, మెట్రో మరియు ఎంఎంటిసి సర్వీసులతో ఆర్టీసీని అనుసంధానం చేసి రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ఆర్టీసీ పేదవాడి గుండె చప్పుడు అని, కాబట్టి యాజమాన్యం తీసుకుంటున్న సంక్షేమ, అభివృద్ధి చర్యల్లో ఉద్యోగులంతా మరింత బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ తోటి ఉద్యోగి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు సంస్థలోని సిబ్బంది అంతా ఏకతాటిపైకి వచ్చి రూ. 90.85 లక్షల భారీ ఆర్థిక సహాయాన్ని అందించడం ఆర్టీసీ ఉద్యోగులలో ఉన్న అంతర్గత బంధానికి, పరస్పర సహకారానికి ఒక గొప్ప నిదర్శనమన్నారు. సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్క ఉద్యోగికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఒక ఉద్యోగి కష్టంలో ఉంటే మొత్తం సంస్థ అండగా నిలవాలనే గొప్ప సంస్కృతి టీజీఎస్ ఆర్టీసీ సొంతమని, ఈ కార్యక్రమం ఆ విలువలను మరోసారి చాటిచెప్పిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం కట్టుబడి ఉందని, సిబ్బందికి అవసరమైన భద్రత, శిక్షణ, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతర చర్యలు తీసుకుంటున్నామని ఎండీ స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని, ప్రతి డ్రైవర్, కండక్టర్ అత్యంత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ



ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సంస్థ ఆర్థిక బలోపేతంతో పాటు ఉద్యోగుల సంక్షేమం కూడా సమానంగా ముఖ్యమని యాజమాన్యం విశ్వసిస్తోందని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తాము అందుబాటులో ఉంటామన్నారు. ప్రయాణికులకు నాణ్యమైన, సురక్షితమైన, సమయపాలనతో కూడిన సేవలు అందించేందుకు డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ టికెటింగ్, బస్సుల ఆధునీకరణ వంటి ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. సంస్థ అభివృద్ధికి ఉద్యోగుల క్రమశిక్షణ, సేవాభావం, టీమ్‌వర్క్ అత్యంత అవసరమని, ప్రతి ఉద్యోగి సంస్థ ప్రతిష్ఠను పెంచేలా ప్రజలకు సేవలు అందిస్తే టీజీఎస్ ఆర్టీసీ దేశంలోనే ఆదర్శవంతమైన ప్రజా రవాణా సంస్థగా ఎదుగుతుందని ఎండీ నాగిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. దివంగత కోల శంకర్ సతీమణి హేమలత మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తమ కుటుంబానికి అండగా నిలిచి సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాన్ని నిలబెడుతున్న ఆర్టీసీ ఉద్యోగులకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న తన భర్త శంకర్‌గౌడ్ కోరికను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుఆర్టీసీ యూనియన్ నాయకులు, పలువురు ఉన్నతాధికారులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎపి యువతకు టూరిజం గైడ్స్‌గా ఉపాధి

**పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి**

**జైపూర్,**

:ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు టూరిజం గైడ్స్‌గా ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పర్యటన కొనసాగుతుంది. సోమవారం టూరిజం గైడ్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్ రాథోడ్‌తో మంత్రి దుర్గేష్ సమావేశమయ్యారు. టూరిజం గైడ్స్ ఫెడరేషన్ సహకారంతో ఏపీ యువతకు టూర్ గైడ్స్‌గా ట్రైనింగ్ ఇవ్వాలని ఈ సందర్భంగా రాథోడ్‌ను ఆయన కోరారు. ఈ నేపథ్యంలో ఆంధప్రదేశ్‌లో పర్యటించాలంటూ రాథోడ్‌ను కందుల దుర్గేష్ ఆహ్వానించారు. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేందుకు త్వరలో టూరిజం గైడ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు ఆంధప్రదేశ్‌కు వస్తారని తెలిపారు. మరికొన్ని రోజుల్లో ఆంధప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాల్లో ఏఐ డిజిటల్ గైడ్స్‌తో పాటు ప్రొఫెషనల్ టూర్ గైడ్స్ అందుబాటులోకి వస్తారని మంత్రి దుర్గేష్ వివరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో పర్యాటక రంగంలోని 20 కీలక విభాగాలలో 10 వేల మంది యువతకు శిక్షణ అందించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ భావిస్తున్నారు.

# 1న మోడీ చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

**నిర్మాణ పనులు పూర్తి కావడంతో ప్రారంభానికి ఏర్పాట్లు**

**ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు అని, శ్రీనివాస్**

**విజయనగరం,**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 1వ తేదీన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ మేరకు ప్రధాని పర్యటన ఏర్పాట్లను అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు హోం మంత్రి కీలక సూచనలు చేశారు. ఉత్తరాంధ్ర సంస్కృతి ప్రతిబింబించేలా జానపద కళారూపాలతో స్వాగత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రధాని పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు హోం మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. గత పదేళ్ల వరకు ఒక సాధారణ గ్రామంగా ఉన్న భోగాపురం ఇప్పుడు రూపురేఖలు మారాయి. విమానాశ్రయం ఏర్పాటుతో నేడు ఉత్తరాంధ్ర ప్రగతికి మణిహారం కాబోతోంది. రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన తెదేపా ఈ ప్రాంతంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి ప్రతిపాదించింది. అప్పట్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు చొరవ, ఎన్డీయే ప్రభుత్వం అనుమతితో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత అప్పటి వైకాపా ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. 2023 మే 23న ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి విమానాశ్రయం నిర్మాణానికి రెండోసారి శంకుస్థాపన చేశారు. సరిగ్గా ఏడాదికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం.. కేంద్రంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు చేపట్టడంతో ప్రాజెక్టు నిర్మాణం వేగంగా సాగింది. సుమారు రెండున్నరేళ్లలో విమానాశ్రయం నిర్మాణం పూర్తయ్యింది. ఆగస్టు ఒకటిన ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఉత్తరాంధ్ర వాసుల సహా



రాష్ట్రంలోని నిరుద్యోగుల ఉపాధికి ఈ ప్రాజెక్టు ఊతమివ్వనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు లక్షల మందికి ఉపాధి కల్పిస్తుందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వివిధ సందర్భాల్లో పేర్కొన్నారు. పర్యాటక రంగంలోనూ వేలాది ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. పారిశ్రామిక, రవాణా రంగాలు భావితరాలకు బంగారు భవిత అందించనున్నాయి. 136 ఎకరాల్లో జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యు సిటీ విమానాశ్రయానికి అనుబంధంగా ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టును ఏడాదిలోపు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇక్కడ పైలట్లు, రక్షణ రంగ నిపుణులను తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి. విమానాశ్రయం సహా ఇతర భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులతో ప్రధానమైన అభివృద్ధి కేంద్రంగా మారనుంది. త్వరలో వ్యవసాయ, ఉద్యాన పంటల ఉత్పత్తులు, సముద్ర సంపద, ఔషధాల తయారీ ముడిసరకుల ఎగుమతులు.. ఇక్కడకు అవసరమైన సరకుల దిగుమతులతో రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక, రవాణా కేంద్రంగా అవతరించనుంది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులు, పర్యాటకులతో భారత విమానయాన పరిశ్రమలో కీలక పాత్ర పోషించనుంది. విమానాశ్రయం చుట్టూ ఒక నగరాన్ని నిర్మించే ప్రతిపాదన ఉంది. ఇందులో పారిశ్రామిక మండలం, విమానయాన, విద్య, ఆరోగ్య సంరక్షణ మండలాలు నెలకొల్పాలని యోచిస్తున్నారు. 139 ఎకరాల్లో జీఎంఆర్ టౌన్‌షిప్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పలుమార్లు సందర్శించి పనులను స్వయంగా పర్యవేక్షించారు.

## మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం...

**చివరి దశకు చేరుకున్న పరీక్షలు**

**నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ పనులు**

**భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ**

**శాస్త్రీయ విధానంతో కాళేశ్వరం బ్యారేజీల పునరుజ్జీవనం**

**నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,**

: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బ్యారేజీల పునరుద్ధరణలో ప్రభుత్వం పూర్తిగా శాస్త్రీయ విధానాన్నే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. నిపుణులు భద్రతపై పూర్తి స్థాయిలో ధ్రువీకరించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకురాబోమని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ , నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని అత్యున్నత సాంకేతిక సంస్థలు నేల స్వభావం, పునాదులు, కాంక్రీట్ నిర్మాణం, ఇతర నిర్మాణ భాగాలపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆ పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని, వాటి ఫలితాలను ఐఐటీ బొంబాయికి పంపించగా, అక్కడ నిపుణులు సమగ్ర పునరుద్ధరణ డిజైన్లను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం డయాఫ్రం వాల్ నిర్మాణం పునరుద్ధరణలో భాగం కావచ్చని భావిస్తున్నప్పటికీ, అన్ని సాంకేతిక నివేదికలను పరిశీలించిన అనంతరమే తుది మరమ్మతుల విధానాన్ని నిర్ణయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక పర్యవేక్షణ కమిటీ, జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ , కేంద్ర జల సంఘం సూచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. పునరుద్ధరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞులైన ఇంజినీర్ల సేవలను ప్రభుత్వం వినియోగిస్తోందని, కల్నల్ పరిక్షిత్ మెహ్రా నేతృత్వంలోని సమన్వయ కమిటీ పరీక్షలు, సాంకేతిక ప్రణాళికలను పర్యవేక్షిస్తూ పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. ÷-రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పునరుద్ఘాటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాస్త్రీయ పరీక్షలు, నిపుణుల రూపకల్పన, చట్టబద్ధ భద్రతా అనుమతులు పూర్తయిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ కీలక ప్రాజెక్టును శాశ్వత భద్రతతో పునరుద్ధరించి రాష్ట్ర అవసరాలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

## అయోధ్య విరాళాలపై సీనియర్ అధికారులతో దర్యాప్తు

**వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూడొద్దన్న సుప్రీం**

**న్యూఢిల్లీ,**

అయోధ్య రామమందిర నిధుల దుర్వినియోగం కేసుపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆలయ విరాళాలు దారిమళ్లాయనే ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు సోమవారం విచారించింది. ఈ కేసును స్థానిక పోలీసుల ద్వారా కాకుండా సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా విచారణ జరిపే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దర్యాప్తు పురోగతిపై స్టేటస్ రిపోర్టును ధర్మాసనానికి సమర్పించారు. ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసినట్లు కేంద్రం న్యాయస్థానానికి తెలిపింది. ఎస్ఐటీ ఏర్పాటుపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు స్వీకరించి కోర్టుకు తెలియజేస్తామని ఎస్‌జే వెల్లడించారు. ఈ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూడవద్దని పిటిషనర్లను హెచ్చరించింది. కోర్టులు రాజకీయ వేదికలు కావన్న ధర్మాసనం.. ఈ ఆరోపణలపై నిష్పాక్షికంగా, సమగ్రంగా దర్యాప్తు జరగడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసింది. పిటిషనర్ల తరపు న్యాయవాదులు భక్తులు సమర్పించిన కానుకలు, విరాళాలకు సంబంధించిన అన్ని రికార్డులను భద్రపరచాలని కోర్టును కోరారు. అలాగే విరాళాలకు సంబంధించిన రసీదులను ప్రత్యేక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.

## ఎస్‌బిఐ పర్యవేక్షణలో విరాళాల లెక్కింపు

**ఆయోధ్య విరాళాల లెక్కింపుపై కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ, అయోధ్య రామమందిరానికి భక్తుల నుంచి అందుతున్న విరాళాల లెక్కింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆలయ విరాళాల లెక్కింపు బాధ్యతలను దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షించనుంది. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడం, అందుకు అనుగుణంగా కానుకల రూపంలో వస్తున్న నగదు, బంగారు, వెండి కానుకలను ఎప్పటికప్పుడు లెక్కించడం ట్రస్ట్ సిబ్బందికి పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ కీలక మార్పులు చేపట్టారు.

విరాళాల లెక్కింపు మొత్తం నిపుణులైన ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బంది సమక్షంలో, పూర్తి భద్రత నడుమ జరుగుతుంది. పెరిగిపోతున్న కానుకల నిల్వలను దృష్టిలో ఉంచుకుని, రోజుకు 12 గంటల పాటు లెక్కింపు ప్రక్రియను కొనసాగించనున్నారు. ఈ 12 గంటల లెక్కింపు నిరంతరాయంగా సాగేందుకు వీలుగా సిబ్బందిని రెండు షిఫ్టులుగా విభజించారు. బాలరాముడి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు. హుండీలు అతి తక్కువ సమయంలోనే నిండిపోతుండ టంతో, సాంప్రదాయ పద్ధతిలో లెక్కింపు ఆలస్యమవుతోంది. ట్రస్ట్ వర్గాల సమాచారం ప్రకారం ఈ కొత్త వ్యవస్థ ద్వారా లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, అత్యంత వేగంగా, పారదర్శకంగా నగదును బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడానికి వీలవుతుంది.

PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

## సంపాదకీయం...

# సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై బీమా భద్రత పెంపు!

బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల విశ్వాసానికి మూలాధారం డిపాజిట్లు. ముఖ్యంగా పదవీ విరమణ తర్వాత వారి వారి జీవితకాల పొదుపులను ఫిక్సెడ్ డిపాజిట్ల రూపంలో ఉంచే సీనియర్ సిటిజన్లకు బ్యాంకు డిపాజిట్ అనేది కేవలం పెట్టుబడి కాదు, అది వారి జీవన ఆధారం. ఇటువంటి నేపథ్యంలో సీనియర్ సిటిజన్ల డిపాజిట్లకు పూర్తి బీమా రక్షణ కల్పించాలన్న ప్రతిపాదన దేశవ్యాప్తంగా చర్చ కు దారితీసింది. దేశంలోని కొన్ని వర్గాల బ్యాంకు డిపాజిట్లపై, అంటే ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, చిన్న డిపాజిటర్లకు పూర్తి బీమా రక్షణ కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్ ఎం.రాజేశ్వరరావు ప్రతిపాదనపై ఆ వర్గాల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఇటీవల జైపూర్ లో జరిగిన డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ ప్రతిపాదన చేశారు. అదే సమావేశంలో మరో డిప్యూటీ గవర్నర్ జె. స్వామినాథన్ మాట్లాడుతూ డిపాజిట్ బీమాకు రిస్క్ ఆధారిత ప్రీమియం విధానాన్ని అమలు చేయాలన్న సూచన కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు పేర్కొన్నారు. రిస్క్ ఎక్కువగా ఉన్న బ్యాంకులు ఎక్కువ ప్రీమియం చెల్లించే విధానాన్ని తీసుకురావాలన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు. అయితే అన్ని డిపాజిట్లకు పూర్తి బీమా కల్పించడం సరైన పరిష్కారం కూడా కాకపోవచ్చు అని ఆయన తెలిపారు. దీనివల్ల బ్యాంకులు అధిక ప్రమాదకర విధానాలను నివారించే ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. బీమా పరిమితి పెంపు సహకార బ్యాంకుల వైఫల్యాల నేపథ్యంలో ప్రతిపాదించినట్లుగా ఉంది. అయితే ఇది ప్రస్తుతం ప్రతిపాదన మాత్రమే. డిపాజిట్ బీమా అమలులోకి వచ్చినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 1993లో ఆనాటి రూపాయి మారకం విలువ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని లక్ష రూపాయల వరకే బీమా రక్షణగా నిర్ణయించారు. అనంతరం కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వంపై వచ్చిన విపరీతమైన ఒత్తిడితో గత్యంతరం లేని పరిస్థితుల్లో, మూడు దశాబ్దాల అనంతరం 2022లో ఐదు లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. డిఐసిజిసి ద్వారా ఒక్కో డిపాజిటర్‌కు ఒక్కో బ్యాంకులో గరిష్టంగా ఐదు లక్షల రూపాయల వరకు మాత్రమే బీమా రక్షణ ఉంది. ఏదైనా ఒక బ్యాంకు సంక్షోభంలోకి వెళితే, 5 లక్షల రూపాయలు పైబడిన డిపాజిట్లకు ఎటువంటి భద్రత లేదు. గత రెండు దశాబ్దాలలో అనేక అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు ఆర్థిక అవకతవకలు, నిర్వహణ లోపం, అధిక రుణాల మంజూరు, నియంత్రణలో లోపాల వంటి కారణాలతో సంక్షోభంలో కూరుకుపోయాయి. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబ్ అండ్ మహారాష్ట్ర కో- ఆపరేటివ్ (పిఎంసి) బ్యాంకు కుప్పకూలిన సంఘటనలో వేలాది మంది డిపాజిటర్లు తమ జీవితకాల పొదుపులను తిరిగి పొందేందుకు నెలల తరబడి, కొన్ని సార్లు సంవత్సరాలపాటు వేచి చూడాల్సి వచ్చింది. వైద్య ఖర్చులతో పాటుగా కుటుంబ అవసరాలకు కూడా తీసుకోలేని పరిస్థితులు ఎదురయ్యాయి. అలాగే మాధవపుర మర్కంటైల్ కో ఆపరేటివ్ బ్యాంకు, సికెపి కో ఆపరేటివ్ బ్యాంక్, రూప కో ఆపరేటివ్ బ్యాంక్, సీర్మార్ అర్బన్ కో–ఆపరేటివ్ వంటి పలు సహకార బ్యాంకులు కూడా ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఐదు లక్షల బీమా పరిమితిని పెంచడం జరిగింది. అయినప్పటికీ పదవీ విరమణ అనంతరం తమ మొత్తం పొదుపులను ఫిక్సెడ్ డిపాజిట్లలో పెట్టే సీనియర్ సిటిజన్లకు ఈ పరిమితి ఇప్పటికీ సరిపోవడం లేదనే వాదన బలంగా వినిపిస్తోంది. దేశంలోని మొత్తం ఫిక్సెడ్ డిపాజిట్లలో దాదాపు 40 శాతం సీనియర్ సిటిజన్లకు సంబంధించినవి కావడం పెద్ద విశేషం.

# స్టార్టప్ టూ... స్కై హై...

హైదరాబాద్, జూలై 21 (అర్జున్ సమాచారం ప్రతినిధి)

శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుండి జూలై 18, శనివారం, మధ్యాహ్నం 12:05 గంటకి విక్రమ్–1 ప్రయోగం ప్రారంభమైంది. 17 నిమిషాల తర్వాత, ఇది తన పేగులకు సంబంధించినఉపకరణాలను విజయవంతంగా విడుదల చేసింది. ఈ ఘనతకు 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌లో సంబరాలు గట్టిగా జరిగాయి. ఈ తొలి ప్రయోగం, 'ఆగమన్' అని పిలువబడింది,భారతదేశాన్ని ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగ సామర్థ్యం కలిగిన మూడవ దేశంగా నిలిపింది. అయితే, తెలంగాణకు ఇది ఒక దశాబ్ద కాలం పాటు ఆవిష్కరణ వ్యవస్థను నిర్మించడానికి పెట్టిన పెట్టుబడికి ఫలితం. ఈప్రయాణం 2015 నవంబరులో ప్రారంభమైంది, అప్పటి ఐటీ మరియు పరిశ్రమల మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో టీ హబ్ ప్రారంభమైంది, ఇది అప్పటివరకు భారతదేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇన్క్యుబేటర్.ప్రారంభోత్సవంలో, రతన్ టాటా దీనిని 'భారతదేశానికి కొత్త ముఖం' అని పేర్కొన్నారు. ఈ చుట్టూ, రాష్ట్రం విస్తృతమైన నెట్‌వర్క్‌ను నిర్మించింది – ప్రోటోటైపింగ్ కోసం టీ వర్క్స్, మహిళా వ్యాపారులకు,నైపుణ్యాలు, పరిశోధన మరియు అకాడమియా–ఇండస్ట్రీ సంబంధాల కోసం టాస్క్, రిచ్ తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ సెల్. స్కైరూట్ ఎయిరోస్పేస్ ఈ వ్యవస్థలో జన్మించింది. 2018లో, మాజీ ఇస్రోశాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన మరియు నాగ భారత్ డాకా స్థాపించిన ఈ



కంపెనీ, ౧-౧బఎలో ప్రారంభ సంవత్సరాలలో ఇన్క్యుబేట్ చేయబడింది, మెంటార్షిప్, పెట్టుబడిదారుల ప్రాప్తి మరియువ్యాపార మద్దతు పొందింది. ఇది డ్రాయింగ్‌ల నుండి హార్డ్‌వేర్‌కు మారుతున్నప్పుడు, తన ఇంజనీర్లకు ప్రోటోటైపింగ్ సౌకర్యాలను అందించింది, దీని ద్వారా భాగాలను డిజైన్ చేయడం, పరీక్షించడం మరియుమెరుగుపరచడం జరిగింది. దీని వల్ల సాధించిన ఫలితాలు త్వరగా వచ్చాయి. 2022 నవంబరులో, స్కైరూట్ యొక్క ఉపఆర్బిటల్ విక్రమ్–ూ, ఇస్రో యొక్క సౌకర్యాల నుండి రాకెట్‌ను ప్రయోగించినతొలి భారతీయ ప్రైవేట్ కంపెనీగా నిలిచింది. టీ హబ్ లో జరిగిన ఒక వేడుకలో, కేటీఆర్ దీనిని భారతదేశం యొక్క అంతరిక్ష సాంకేతిక పరిశ్రమకు 'నిజంగా చరిత్రాత్మక క్షణం' అని పేర్కొన్నాడు. 'ఇదిహైదరాబాద్ నుండి మరింత మంచిగా జరగలేదు' అని చెప్పాడు మరియు రాష్ట్రంలో దేశంలోని తొలి సమగ్ర రాకెట్ డిజైన్, తయారీ మరియు పరీక్షా సౌకర్యం కోసం ప్రోత్సహించాడు. 'వారు తమ రాకెట్లనుఇతర ప్రాంతాలకు పంపకూడదు' అని ఆయన అన్నారు. 2025 నవంబరులో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హైదరాబాద్‌లోని స్కైరూట్ యొక్క ఇన్ఫినిటీ క్యాంపస్‌లో ఫ్లైట్–రెడీ విక్రమ్–1నుఆవిష్కరించారు. 2026 మే నాటికి, ఈ కంపెనీ భారతదేశంలోనే తొలి స్పేస్ టెక్ యూనికార్న్‌గా మారింది. రెండు నెలల తర్వాత, ఇది ఉపగ్రహాలను ఆకాశంలోకి పంపించింది. విక్రమ్–1, సుమారు 20మీటర్ల ఎత్తు, 350 కిలోల బరువున్న చిన్న ఉపగ్రహాలను తక్కువ భూమి కక్ష్యలోకి తీసుకెళ్లగలదు – ఇది హైదరాబాద్‌ను ప్రపంచ చిన్న ఉపగ్రహాల మ్యాప్‌లో బలంగా నిలబెట్టింది మరియు నగరానికి కొత్తరకం ప్రొపల్షన్, ఉపగ్రహ మరియు ఎయిరోస్పేస్–మటీరియల్స్ స్టార్టప్‌లను ఆకర్షించింది. భారతదేశానికి, ఇది ప్రైవేట్ స్పేస్‌ఫ్లైట్‌లో ఒక దూకుడు. తెలంగాణకు, ఇది చివరకు ప్రారంభానికి క్లియర్ అయిన దృష్టి.

# ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

### కెకె కమిటీకి నివేదిక అందించిన కవిత


హైదరాబాద్,

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి మంగళవారం ఆమె అందజేశారు. అనంతరం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి వద్ద ఆమె మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఈ సందర్భంగా ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆ కమిటీ చైర్మన్‌తో ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగితే తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి చైర్మన్‌గా కె. కేశవరావును నియమించింది.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# నీలో గొప్ప ట్యాలెంట్ ఉంది

### గుర్నూర్ బ్రార్ పై ఫ్యాన్స్ కామెంట్స్

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఎట్టకేలకు విజయాన్ని అందుకుంది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో చిత్తు చిత్తుగా ఓడిన భారత జట్టు.. తొలి వన్డేలో మాత్రం ఘనవిజయాన్ని అందుకుంది. సీనియర్లు రావడంతో జట్టు బలంగా తయారైంది. మొదట బౌలర్లు ప్రతాపం చూపిస్తే.. ఆ తర్వాత బ్యాటర్లు రెచ్చిపోయారు. ఫలితంగా భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు విఫలం అయ్యారు. కోహ్లీ కేవలం 5 పరుగులు చేసి అవుటైతే.. రోహిత్ శర్మ 11 పరుగులు మాత్రమే చేశాడు. అయితే గిల్ (80 రిటైర్డ్ హర్ట్) జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ గెలవడానికి ముఖ్య కారణం బౌలర్లు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ ఆరంభంలో మంచి ప్రదర్శన చేసింది. ముఖ్యంగా బెన్ డకెట్ (43) అద్భుతంగా ఆడాడు. తొలి వికెట్‌కు బెతెల్ (14)తో కలిసి 61 పరుగులు జోడించారు. ఈ దశలో ఇంగ్లండ్ 300కు పైగా పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే ఇక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. కొత్త బౌలర్ గుర్నూర్ బ్రార్ టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. బంతిని అందుకున్న అతడు 3 బంతుల వ్యవధిలో 2 వికెట్లు తీశాడు. 13వ ఓవర్ వేసిన బ్రార్.. మొదట జాకబ్ బెతెల్‌ను అవుట్ చేశాడు. అనంతరం డేంజరస్ ప్లేయర్ బెన్ డకెట్‌ను అవుట్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 2 పరుగుల తేడాతో రెండు వికెట్లను కోల్పోయింది. ఇక ఇక్కడి నుంచి భారత జట్టు పుంజుకుంది. ఆ వెంటనే మరో డేంజరస్ ప్లేయర్ హ్యారీ బ్రూక్‌ను బుమ్రా అవుట్ చేశాడు. అంతే ఇంగ్లండ్ వెంటవెంటనే 3 వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కూడా ఇంగ్లండ్ క్రమం తప్పకుండా వికట్లను కోల్పోయింది. ఒక దశలో 61 పరుగులకు వికెట్ లేకుండా ఉన్న ఇంగ్లండ్.. 46 పరుగుల తేడాతో 6 వికెట్లను కోల్పోయింది.గుర్నూర్ బ్రార్ 9 ఓవర్లలో 2 వికెట్లు తీశాడు. అయితే మ్యాచ్ మధ్యలో కాస్త అతి కూడా చేశాడు. బెన్ డకెట్ నేరుగా కొట్టిన షాట్‌ను అడ్డుకున్న బ్రార్.. బంతిని డకెట్ వైపు విసిరాడు. ఆ తర్వాత బంతిని డకెట్ సిక్సర్ బాదాడు. సోషల్ మీడియాలో.. ఇలాంటి అతి పనులు చేయకు బ్రార్.. నీలో గొప్ప ట్యాలెంట్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# భారత తుది జట్టులో మార్పులు

### తుది జట్టులోకి కేఎల్ రాహుల్

మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఆదివారం మూడో వన్డే జరగనుంది. తొలి వన్డేలో భారత్ గెలిస్తే.. రెండో వన్డేలో ఇంగ్లండ్ నెగ్గింది. దాంతో సిరీస్ విజేత మూడో వన్డేలో తేలనుంది. క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్‌లో ఈ పోరు జరగనుంది. , ఈ హై–వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు భారత తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రెండో వన్డేకు దూరమైన కేఎల్ రాహుల్ మూడో వన్డే కోసం తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అనారోగ్యం కారణంగా అతడు రెండో వన్డేకు దూరమయ్యాడు. అతడు ఫిట్‌గా ఉంటే మాత్రం మూడో వన్డే ఆడటం పక్కా. అదే జరిగితే ఇషాన్ కిషన్ పక్కకు తప్పుకోవాల్సిందే. ఇక మరో మార్పు కూడా జరగనుంది. రెండో వన్డే మ్యాచ్ ఆడుతున్న సమయంలో వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయానికి గురయ్యాడు. గాయం తీవ్రత దృష్ట్యా అతను మూడో వన్డేలో ఆడే అవకాశాలు లేవు. అతడి స్థానంలో హర్ష్ దూబే తుది జట్టులో ఆడతాడని బీసీసీఐ అధికారికంగా తెలిపింది. రెండో వన్డేలో వాషింగ్టన్ సుందర్ కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ విషయాన్ని గిల్ పరోక్షంగా ప్రస్తావించాడు. ఇక ప్రిన్స్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే మాత్రం ప్రసిధ్ కృష్ణ తప్పుకోవాల్సి ఉంటుంది. అయితే అది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. ఇక మరోవైపు రోహిత్ శర్మపై కూడా చాలా వార్తలే నడుస్తున్నాయి. చివరి వన్డే అంటూ కొందరు.. అబ్బే అదేం లేదంటూ బీసీసీఐ ఖండించడం చకచకా జరిగిపోయాయి. ఇప్పటికే రోహిత్ శర్మ పేరెంట్స్ లండన్ చేరుకున్నారని సమాచారం. ఏదో జరుగుతుందని లేకపోతే పేరెంట్స్ ఎందుకు వెళ్తారంటూ సరికొత్త ప్రచారం మొదలైంది.



# ఫుట్‌బాల్ చరిత్రలో కొత్త అధ్యాయం

ఫిఫా అధికారిక ప్రకటన ప్రకారం, జులై 19న న్యూయార్క్–న్యూజెర్సీ స్టేడియంలో జరిగే స్పెయిన్ జం అర్జెంటీనా ఫైనల్ విజేత జట్టు సభ్యులు బెస్పోక్ (కస్టమ్) చాంపియన్‌షిప్ రింగ్స్‌ను అందుకోనున్నారు. ఇవి ఫిఫా పోటీల్లో ఇప్పటివరకూ ఎప్పుడూ ఇవ్వని మొదటి రింగ్స్. రింగ్ ఒక వైపు ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీనీ, మరో వైపు విజేత జట్టు గుర్తింపును ప్రతిబింబించేలా డిజైన్ చేశారు. బంగారు రంగులో, నీలి సఫైర్స్, డైమండ్స్‌తో అలంకరించిన ఈ రింగ్స్ అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. మొత్తం 2,026 లిమిటెడ్ ఎడిషన్ రింగ్స్ తయారుచేశారు. వీటిలో 30 రింగ్స్.. విజేత జట్టు సభ్యుల (ప్లేయర్స్, స్టాఫ్) కోసం రిజర్వ్ చేశారు. మిగిలిన సుమారు 1,996 రింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ కోసం అమ్మబోతున్నారు. ఇప్పటి వరకు అధికారిక ధర ప్రకటించలేదు. ఒక్కో రింగ్ సుమారు ৩25,000 (సుమారు ?21 లక్షలు) ఉండవచ్చని అంచనా ఉంది. బంగారు, డైమండ్స్, సఫైర్స్‌తో తయారైన లగ్జరీ రింగ్ కాబట్టి ధర ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రతి రింగ్ ఇండివిద్యువల్‌గా నంబర్ చేసినది. ఇది టోర్నమెంట్‌ను స్మరించుకోవడానికి ఒక ప్రత్యేక సంకేతం. ఫిఫా ఈ చర్యను అమెరికన్ స్పోర్ట్స్‌లోని చాంపియన్‌షిప్ రింగ్స్ సంప్రదాయం నుంచి ప్రేరణ పొంది ప్రవేశపెట్టింది. ఈ అప్‌డేట్ ఫుట్‌బాల్ ప్రపంచాన్ని కదిలించింది. కొందరు ఫ్యాన్స్ దీనిని స్వాగతించగా, మరికొందరు ఫుట్‌బాల్‌కు అమెరికన్ ఇన్‌ఫ్లుయెన్స్ అని విమర్శించారు. అయినప్పటికీ, విజేతలు.. ట్రోఫీ, గోల్డ్ మెడల్స్‌తో పాటు ఈ రింగ్స్‌ను కూడా అందుకోవడం చరిత్రాత్మకం అవుతుంది. రింగ్ డిజైన్‌లో ఫిఫా వరల్డ్ కప్ లోగో, తద్వారా ఈ రింగ్ ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందుతుంది. ఈ ప్రకటన ఫిఫా ఆర్గనైజేషన్ ద్వారా జూలై 16–17న వెలువడింది. ఈ టోర్నమెంట్.. హోస్ట్ దేశాలైన కెనడా, మెక్సికో, ఖూూలో జరుగుతోంది. ఫైనల్‌లో స్పెయిన్ (యూరో చాంపియన్స్), అర్జెంటీనా (డిఫెండింగ్ చాంపియన్స్) మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ రింగ్స్ విజేతల గౌరవాన్ని మరింత పెంచుతాయని ఫిఫా తెలిపింది. ఫ్యాన్స్ ఈ రింగ్స్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇవి కలెక్టర్స్ ఐటెమ్‌గా మారవచ్చు. ఫిఫా ఈ కొత్త ట్రెండ్‌తో వరల్డ్ కప్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాలని భావిస్తోంది. మొత్తంగా, ఇది ఫుట్‌బాల్‌లో ఆధునికీకరణకు ఉదాహరణ.



# జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా, నీట్ నిరసనలపై మోదీ సర్కార్‌పై జైరాం రమేశ్ ఫైర్

నీట్-యూజీ 2026 పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో రైతుల దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేసినందుకు మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేత బలవంతంగా రాజీనామా చేయించారని, ఇప్పుడు పేపర్ లీకేజీలపై నిరసనలు చేస్తున్న యువతను సైతం అదే తరహాలో కేంద్రం అణచివేస్తోందని ఆయన ఆరోపించారు. జగదీప్ ధన్‌ఖడ్‌ను ఎంతో ఘనంగా ఉపరాష్ట్రపతి పదవిలో కూర్చోబెట్టిన ప్రధాని మోదీ, రైతుల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆయన పదేపదే విమర్శించడంతో సరిగ్గా ఏడాది క్రితం హఠాత్తుగా ఆయనతో రాజీనామా చేయించారని జైరాం రమేశ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మండిపడ్డారు. రాజ్యసభ ఛైర్మన్‌గా ఐదేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ మూడేళ్లకే రాజీనామా చేయించారని, కనీసం అధికారిక వీడ్కోలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాగా,ఆరోగ్య కారణాల దృష్ట్యా జగదీప్ ధన్‌ఖడ్ 2025 జులై 21న తన పదవికి రాజీనామా చేసిన విషయం



తెలిసిందే.మరోవైపు నీట్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ నేతలు సోమవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, రాజ్యసభ సభా నాయకుడు జేపీ నడ్డాను కలిసి తమ డిమాండ్లను వినిపించారు. నీట్ పరీక్షకు సిద్ధమవుతూ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందించాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వంతో చర్చలు జరపాలనే ప్రతిపాదన ముందుగా నిరసనకారుల నుంచే వచ్చిందని, వారు తమ దీక్షను విరమించాలని జేపీ నడ్డా విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉండగా, తమ డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్ వైపు సీజేపీ చేపట్టిన ర్యాలీ తీవ్ర హింసాత్మకంగా మారింది. నిరసనకారులు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణలో 118 మందికి పైగా పోలీసులు గాయపడ్డారని ఢిల్లీ పోలీస్ అధికారులు వెల్లడించారు. తాము పదేపదే హెచ్చరికలు చేసినప్పటికీ నిరసనకారులు వెనక్కి తగ్గలేదని, పైగా పోలీసులపైకి రాళ్లు రువ్వడంతో పాటు బారికేడ్లను తోసుకుని వచ్చే ప్రయత్నం చేశారని పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను, వాహనాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ఈ ఘర్షణల్లో స్పెషల్ కమిషనర్, జాయింట్ కమిషనర్, అడిషనల్ కమిషనర్‌తో సహా పలువురు ఉన్నతాధికారులకు, మహిళా పోలీసులకు గాయాలయ్యాయి. అలాగే సుమారు 60 మంది నిరసనకారులు కూడా ఈ ఘటనలో గాయపడినట్లు సమాచారం.

## జూలై 26న కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### మల్లన్న భక్తులకు తప్పనున్న ప్రయాణ కష్టాలు

తెలంగాణతో పాటు దేశం నలుమూలల నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకునే భక్తుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక శుభవార్తను అందించింది. భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను జూలై 26న లాంఛనంగా ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో ఆధునిక వసతులతో నిర్మితమైన ఈ రైల్వే స్టేషన్ అందుబాటులోకి వస్తే స్వామివారి భక్తులకు ఇన్నాళ్లూ ఉన్న ప్రయాణ కష్టాలు పూర్తిగా తొలగిపోనున్నాయి.ఈ రైల్వే స్టేషన్




నిర్మాణ పనులు ఇప్పటికే 99.5 శాతం పూర్తయ్యాయి. సుమారు రూ. 5.63 కోట్ల వ్యయంతో ఈ స్టేషన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 450 మీటర్ల పొడవు, 10 మీటర్ల వెడల్పుతో కూడిన భారీ హై-లెవల్ ప్యాసింజర్ ప్లాట్‌ఫారమ్‌ను ఇక్కడ నిర్మించారు. అలాగే ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ఐదు ప్లాట్‌ఫారమ్ షెల్టర్లు, ఒక విశాలమైన వెయిటింగ్ హాల్, 3-సీటర్ బెంచీలు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా టికెట్ బుకింగ్ కౌంటర్లతో పాటు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విశాలమైన పార్కింగ్ స్థలాన్ని, స్వచ్ఛమైన తాగునీటి వసతిని కల్పించారు.అంతేకాకుండా మహిళలు, పురుషులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా టాయిలెట్లను నిర్మించారు.మరోవైపు, ఈ స్టేషన్ నిర్మాణంలో స్థానిక సంస్కృతి ఉట్టిపడేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మల్లన్న స్వామి వారి వైభవాన్ని, స్థానిక ప్రకృతి అందాలను కళ్లకు కట్టేలా స్టేషన్ ప్రాంగణంలో వేసిన మురల్ పెయింటింగ్స్ భక్తులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. ఈ నూతన రైల్వే స్టేషన్ రాకతో తెలంగాణలో ఆధ్యాత్మిక పర్యాటకం మరింత బలోపేతం కావడంతో పాటు, ఆ ప్రాంత స్థానిక ఆర్థిక అభివృద్ధికి సైతం ఇది ఎంతగానో తోడ్పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## కరీంనగర్ మున్సిపల్ నర్సరీల్లో మొక్కల కొరత: డిప్యూటీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ నర్సరీల నిర్వహణ తీరుపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరంలోని డ్యాం వద్ద ఉన్న మున్సిపల్ నర్సరీలను ఆయన స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీల్లో పూల, పండ్ల మొక్కల కొరత స్పష్టంగా కనిపిస్తోందని అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ఆరు సంవత్సరాల క్రితం పట్టణ ప్రకృతి వనాల ఏర్పాటులో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ నర్సరీలు ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యానికి గురయ్యాయని సునీల్ రావు మండిపడ్డారు. గతంలో పచ్చదనంతో కళకళలాడిన ఈ నర్సరీలు ఇప్పుడు సరైన నిర్వహణ లేక



వెలవెలబోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో రాబోయే మాసంలో పట్టణంలోని ప్రతి ఇంటికి కనీసం మూడు పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ, ఆ దిశగా మొక్కల పెంపకంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. మొక్కల పెంపకం, పంపిణీ కోసం ఎలాంటి ముందస్తు సన్నాహాలు చేయకపోవడంపై అక్కడి సిబ్బందిని ఆయన నేరుగా ప్రశ్నించారు. ఈ ఏడాదైనా ప్రజలకు మొక్కలు అందించేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదో, గతంలో జరిగిన విధంగా పంపిణీ ఎందుకు నిలిచిపోయిందో అడిగి తెలుసుకున్నారు.నర్సరీల దుస్థితిని గమనించిన వెంటనే మున్సిపల్ ఉన్నతాధికారులతో మాట్లాడిన ఆయన.. లోటుపాట్లను వెంటనే సరిదిద్ది నర్సరీలకు గత వైభవాన్ని తీసుకురావాలని ఆదేశించారు. త్వరలోనే మున్సిపల్ అధికారులతో కలిసి నర్సరీల నిర్వహణపై కార్పొరేషన్ స్థాయిలో మేయర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో మాదిరిగానే నర్సరీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, కరీంనగర్ ప్రజలందరికీ తగినన్ని మొక్కలు సకాలంలో అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పచ్చదనం పెంపొందించే ఈ కార్యక్రమంలో ఇకపై ఎలాంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని అధికారులను సునీల్ రావు హెచ్చరించారు.

## ఎల్ నినో' సవాళ్లపై తెలంగాణ సర్కార్ ప్రణాళికలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో వస్తున్న 'ఎల్ నినో' మార్పులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో సన్నద్ధమవుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఈ వాతావరణ మార్పుల ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో "పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల నుంచి తెలంగాణ సంసిద్ధత వరకు" అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సుకు రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కేవలం ప్రభుత్వపరంగా నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, ఎల్ నినో ప్రభావంపై క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించడమే తమ లక్ష్యమన్నారు. సమస్య తీవ్రతను ముందే గ్రహిస్తే గ్రామాలు, కుటుంబాలు సొంతంగా ప్రణాళికలు వేసుకోగలుగుతాయని అభిప్రాయపడ్డారు. వేల కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో జరిగే ఉష్ణోగ్రతల మార్పులు రాష్ట్రంలోని చెరువులు, వాగులపై ఎలాంటి ప్రభావం చూపుతాయో శాస్త్రవేత్తల ద్వారా విశ్లేషిస్తున్నట్లు వెల్లడించారు. తాగునీరు, సాగునీటితో పాటు పశుపక్ష్యాదులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా రైతులు నష్టపోకుండా ఉండేలా నిపుణుల సూచనలతో తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నామని, ఈ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న టీవీ ఛానెళ్ల సామాజిక బాధ్యతను ఆయన అభినందించారు.విద్యుత్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌ను అమలు చేస్తోందని భట్టి విక్రమార్క వివరించారు. ఎల్ నినో వల్ల ఉష్ణోగ్రతలు పెరగడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఏసీలు, ఫ్యాన్లు, బోర్‌వెల్స్ వాడకం పెరిగి, సాధారణంగా తక్కువ డిమాండ్ ఉండే వర్షాకాలంలోనూ ప్రస్తుతం ఏప్రిల్ నాటి వేసవి గరిష్ట స్థాయికి విద్యుత్ డిమాండ్ చేరుకుందన్నారు. దీనిని తట్టుకునేందుకు పగటిపూట విరివిగా లభించే సోలార్ విద్యుత్‌ను గరిష్టంగా వినియోగించుకుంటూ, తదుపరి అవసరాలకు థర్మల్ విద్యుత్‌ను వాడుకోవడం ద్వారా గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడుతూనే ఆర్థిక భారం తగ్గించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మారుతున్న



సీజన్లకు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

అన్ని అనుబంధ శాఖలను సమన్వయం చేసుకుంటూ సామాజిక బాధ్యతతో ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన ప్లానింగ్ శాఖను డిప్యూటీ సీఎం కొనియాడారు. భవిష్యత్తులో జిల్లా స్థాయిలోనూ ఇలాంటి సదస్సులు నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేస్తూ మరింత చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ప్లానింగ్ డైరెక్టర్ రూఫోస్ దత్తం, ఐఏఎస్ అధికారులు దివ్య దేవరాజన్, గోపి, జితేష్ వి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ లో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇవాళ 84వ ఏట అడుగుపెట్టిన ఖర్గేకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రధాని ఆకాంక్షించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ప్రధాని తన సందేశాన్ని పంచుకున్నారు.రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు భగవంతుడు దీర్ఘాయువును, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నా" అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. ప్రధానితోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సైతం ఖర్గేకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయన చేస్తున్న సేవలను గుర్తుచేస్తూ రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవర అభినందనలు తెలియజేశారు.పార్టీ పట్ల, రాజ్యాంగంపట్ల ఖర్గేకు ఉన్న అంకితభావాన్ని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఎంపీ మాణిక్యం ఠాగూర్ కొనియాడారు. 1942 జూలై 21న కర్ణాటకలోని బీదర్ జిల్లాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఖర్గే.. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో విశేష అనుభవం గడించారు. పలుమార్లు ఎమ్మెల్యేగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ఆయన.. ప్రస్తుతం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022లో కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

## తెగిన రోడ్డు.. రెండు రాష్ట్రాలకు నిలిచిన రాకపోకలు



ములుగు జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల వృక్షాలు నేలకూలాయి.వాజేడు మండలంలోని జాతీయ రహదారి 163 పై ఇసుక వాగు బ్రిడ్జి వద్ద తాత్కాలిక రోడ్డు వర్షానికి తెగిపోవడంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి రాకపోకలు నిలిచిపోయాయి.

## జర్నలిస్టుల పురస్కారాలను కొనసాగించాలి: కే విరాహత్ అలీ

గత ప్రభుత్వం జర్నలిస్టులకు పురస్కారాలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని విస్మరించిందని, వాటిని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే విరాహత్ అలీ మంగళవారం నాడు ఒక ప్రకటనలో కోరారు.ఈ ప్రకటన లో జర్నలిస్టుల పాత్ర గురించి వెల్లడించిన అంశాలు.. చరిత్రాత్మకమైన తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన పాత్ర క్రియాశీలకం.తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కేవలం వార్తలను సేకరించి, ప్రచారం చేసే బాధ్యతకే పరిమితం కాలేదు. ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేయడం, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను, వాస్తవాలను ప్రజలకు చేరవేసి ఉద్యమానికి నైతిక బలం చేకూర్చారు. తెలంగాణ ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న వివక్షను, సామాజిక-ఆర్థిక అసమానతలను, ప్రాంతీయ అన్యాయాలను చర్చకు తీసుకువచ్చారు. అనేక ప్రాంతాల్లో జర్నలిస్టులు ఉద్యమకారులతో కలిసి ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అదేవిధంగా పలుచోట్ల ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీలకు కూడా నాయకత్వం వహించారు.ఉద్యమ సమయంలో పోలీసులు జర్నలిస్టులపై లాఠీచార్జీలు జరిపిన సంఘటనలు ఎన్నో చోట్ల చోటుచేసుకున్నాయి. ఉద్యమానికి కేంద్రంగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీతో పాటు పలు చోట్ల పోలీసులు కెమెరాలను ధ్వంసం చేయడం, వార్తా సేకరణను అడ్డుకోవడం, జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేయడం, బెదిరింపులకు పాల్పడట, గాయపర్చడం వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ విధినిర్వహణలో జర్నలిస్టులు వెనుకడుగు వేయలేదు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను నిర్వర్తించారు. అంతేకాకుండా, ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నందుకు పలువురు జర్నలిస్టులు తమ ఉద్యోగాలను కూడా కోల్పోయారు. కొందరు యాజమాన్యాల ఒత్తిళ్లను ఎదుర్కొన్నారు. మరికొందరు తెలంగాణ ఉద్యమానికి మద్దతు ఇచ్చినందుకు ఉద్యోగాలకు రాజీనామా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి తెలంగాణ సమాజం కోసం తమ జీవితాలను అంకితం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో జర్నలిస్టుల పాత్రను గత ప్రభుత్వం గుర్తించి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజున జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలు అందించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ప్రక్రియ కొనసాగించేందుకు కమిటీ సిఫారసు చేయాలని కోరుతున్నాం.ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని సేవలందించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తింపు కల్పించే విధంగా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించి, వారి సేవలకు తగిన గౌరవం, గుర్తింపు, ప్రభుత్వం కల్పించే అన్ని అర్హతలను అందించాలి.తెలంగాణ ఉద్యమ చరిత్రలో జర్నలిస్టుల సేవలు, త్యాగాలు చిరస్థాయిగా నిలిచేలా కమిటీ న్యాయమైన నిర్ణయం తీసుకోవాలి.



## అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం.. పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర మంత్రులు

బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు భక్తులు, పుర ప్రముఖులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారి కళ్యాణ ఘట్టాన్ని కనులారా వీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ దివ్యమైన కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖల కుటుంబ సభ్యులతో పాటు ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అలాగే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి, శాసనసభ్యులు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్ తదితరులు విచ్చేయగా.. దేవాదాయ శాఖ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. కళ్యాణం వీక్షించేందుకు విచ్చేసిన భక్తులకు, నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,



ఆలయ చైర్మన్ సాయిబాబా పర్యవేక్షణలో నిరంతర విద్యుత్, త్రాగునీరు వంటి మెరుగైన వసతులు కల్పించారు. ప్రతి ఒక్కరికీ అమ్మవారి దర్శనం, కళ్యాణ వీక్షణం సాఫీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. కళ్యాణం ముగిసిన తర్వాత కూడా అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు.ఈ పవిత్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, ట్రాఫిక్ డీసీపీ కాజల్ సింగ్, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఆలయ ఈవో వినోద్ రెడ్డితో పాటు జీహెచ్ఎంసీ, జలమండలి, వైద్య, రెవెన్యూ, పోలీస్, విద్యుత్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది విశేషంగా పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి విగ్రహం వద్ద సౌకర్యాలు కల్పించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కామ విజయ్ బృందం



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జులై 21:**

మంథని పట్టణంలోని మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) విగ్రహం వద్ద మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కామ విజయ్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం మంథని మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించింది. వినతిపత్రంలో విగ్రహం వద్ద మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయడం, తగిన లైటింగ్ సౌకర్యం కల్పించడం, వాటర్ ఫౌంటెన్‌కు మరమ్మత్తులు చేపట్టడం, విగ్రహం పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వినతిపత్రాన్ని స్వీకరించి, అందులో పేర్కొన్న అంశాలను పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామ విజయ్‌తో పాటు పలువురు నాయకుల పాల్గొన్నారు.

## భీమారం లంబాడి తండాలో ముమ్మర 'కార్డన్ అండ్ సెర్చ్'.. 45 వాహనాలు, గుడుంబా సీజ్

### గంజాయి, ఆన్‌లైన్ గేమింగ్‌పై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి: జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్

### రక్షణ కోసం ప్రతీ ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచన





**భీమారం (మంచిర్యాల జిల్లా):అర్జున్ సమాచారం, జూలై 21 :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ శ్రీ ఎ. భాస్కర్ , జైపూర్ ఏసీపీ శ్రీ ఎ. వెంకటేశ్వర్ల సూచనలతో భీమారం గ్రామం లంబాడి తండాలో మంగళవారం తెల్లవారుజామున పోలీసులు ముమ్మర 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. జైపూర్ సీఐ శ్రీ కె. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో గ్రామంలోని అనుమానాస్పద వ్యక్తులను విచారించడంతో పాటు ఇళ్లు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 45 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అలాగే ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.

## సన్న వడ్ల కుంభకోణం గతంలో జరిగిందేమో

**ఈ ప్రభుత్వంలో అలాంటిదేమీ జరగలేదు**

**హరీష్ రావు తదితరుల విమర్శలకు మంత్రి ఉత్తమ్ కౌంటర్**

**హైదరాబాద్,**

ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా - సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదలలో ఎక్స్‌పర్ట్ అయితే.. హరీశ్ రావును మంత్రి పదవి నుంచి కేసీఆర్ ఎందుకు తొలగించారంటూ ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ముందు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావుకు సూచించారు. దేవాదులలో 7 పంపులు నడుస్తున్నాయని.. నేడు మరో రెండు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రూ.14 వందల కోట్ల సంగతి ఏమిటో ముందు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటన

**జగిత్యాల ప్రతినిధి ::అర్జున్ సమాచారం జులై 21::**



వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో గత కొన్ని రోజులుగా విద్యార్థులు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి, వర్షం కురుస్తున్నప్పటికీ విద్యార్థుల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి ఈరోజు బోర్‌వెల్ తవ్వకాలకు భూమిపూజ నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్‌ను ప్రారంభించి విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాలలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తదుపరి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందుతున్న భోజనం నాణ్యత, విద్యా బోధనపై ప్రత్యేకంగా ఆరా తీశారు. విద్యార్థులకు భోజనం, చదువు విషయంలో ఎలాంటి లోపాలు, ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ప్రిన్సిపాల్‌కు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతుల కల్పనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రైతు కష్టాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం.. వరుస మరణాలపై కేటీఆర్ ఆవేదన!

**అర్జున్ సమాచారం జులై 21 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**



మంచిర్యాల జిల్లా, లక్షెట్టిపేట మండలం, రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం రంగపేటలో రైతులతో మాట్లాడిన సందర్భంగా ఆయన ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో స్పందించారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో లేకపోవడం వల్ల ఒకవైపు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మరోవైపు విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో సాగు పనులు దెబ్బతింటున్నాయని అన్నారు. సాగునీటి సమస్యలు కూడా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని పేర్కొన్నారు.



ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నో కష్టాలు, నష్టాలు భరిస్తూ పంటలు పండించిన రైతులకు చివరికి పంట విక్రయాల సమయంలో కూడా ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల తీవ్ర ఆందోళన నెలకొందని కేటీఆర్ ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు లేక రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని, వర్షాలకు ధాన్యం తడిసిపోవడం వల్ల నష్టపోతున్నారని అన్నారు. పంట కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఒక్క రోజులో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయినా రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం కనిపించలేదని కేటీఆర్ విమర్శించారు. రైతుల మరణాలు చోటుచేసుకున్నా పాలకులు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రైతుల కష్టాలు పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ప్రచార కార్యక్రమాలకే పరిమితమైందని ఆరోపించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు వారి కుటుంబాలకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ తొలి బాధ్యత కావాలని, రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణిని వెంటనే మార్చుకోవాలని ఆయన అన్నారు.

## పర్యాటక రంగంలో మెదక్ జిల్లా ఖ్యాతి జాతీయస్థాయికి ఎదగాలి.....- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

మెదక్ జిల్లా హావేలిఘనపూర్ మండలం పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, డి ఎఫ్ ఓ జోజి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, హవేలీఘన్పూర్ తాహసిల్దార్ సింధు రేణుక, డిపిఆర్ఓ రామచంద్ర రాజు. మెదక్ జిల్లాలో గల పర్యాటక, చారిత్రాత్మక వారసత్వ, ఆధ్యాత్మిక మరియు అభయారణ్యాలతో పర్యాటక సర్క్యూట్ రూపొందించడం జరుగుతుంది. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్స్ శవంతి గుప్తా, భువన్ ల బృందం గత ఐదు రోజులుగా కొనసాగిన పలు పర్యాటక ప్రదేశాల సందర్శన ముగింపు తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. సూచనలు సలహాలు,తెలంగాణ టూరిజం (పర్యాటక మరియు సాంస్కృతిక) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, గారి ప్రత్యేక చొరవ మెదక్ శాసనసభ్యులు, మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శ్రద్ధ, ప్రజా ప్రతినిధులు సహకారంతో పర్యాటక స్ఫూర్తితో ముందుకు

**- పర్యాటక రంగంలో మెదక్ జిల్లా విశేష ఖ్యాతి...- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.....**

సోమవారం రాత్రి హవేలీ ఘన్పూర్ మండలం పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు రాష్ట్ర పర్యాటక పురావస్తు శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు. సూచనలు సలహాలు,తెలంగాణ టూరిజం (పర్యాటక మరియు సాంస్కృతిక) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, గారి ప్రత్యేక చొరవ , మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు , మైనంపల్లి రోహిత్ రావు , ప్రత్యేక దృష్టితో ప్రజా ప్రతినిధులు సహకరించిన తీరు మరువలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.మెదక్ జిల్లాలోని పర్యాటక సుందర ప్రకృతి రమణీయ వాతావరణానికి ప్రసిద్ధి చెందిన పోచారం అభయారణ్యంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో



నిర్వహించిన క్యాంప్ ఫైర్ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలోని పర్యాటక, చారిత్రాత్మక వారసత్వ ఆధ్యాత్మిక అభయారణ్యాలతో ఒక సర్క్యూట్ రూపొందిస్తున్నట్టు తెలిపారు .రాష్ట్రంలో పర్యాటక రంగ పర్యాటకశాఖ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో జిల్లాలో ఉన్న చారిత్రాత్మక ఆధ్యాత్మిక వారసత్వ కట్టడాలతో పాటుగా మెదక్ కు తల మాణికమైన పోచారం అభయారణ్యంప్రాంతాలను అభివృద్ధిపరిచి పర్యాటక రంగంలో మెదక్ జిల్లాకు విశేష గుర్తింపులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీసుకురావడానికి కృషి ప్రయత్నంలో భాగంగా గత ఐదు రోజులుగా జిల్లాలోని అనేక ప్రాంతాలను జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్స్ శవంతి గుప్తా, భువన్ ల బృందం పర్యాటక ప్రదేశాల సందర్శన ముగింపు దశకు చేరుకున్నట్లు తెలిపారు. డీఎఫ్ఓ జోజి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, హవేలీ ఘనపూర్ తాహసిల్దార్ సింధు రేణుక , ఈడియం సందీప్, అధికారులు పాల్గొని ప్రకృతి అందాలను ఆస్వాదించారు. క్యాంప్ ఫైర్ చుట్టూ సమావేశమైన అధికారులు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి, పోచారం అభయారణ్యాన్ని మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై పరస్పరం చర్చించారు.ప్రకృతి ఒడిలో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆహ్లాదాన్ని పంచడంతో పాటు పరస్పర సమన్వయాన్ని పెంపొందించేందుకు దోహదపడిందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోచారం అభయారణ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి అడవుల పరిశుభ్రతను కాపాడాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురుఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## ఓటీటీలో వీకెండ్ సందడి .. ఈ వారం 18 కొత్త సినిమాలు, వెబ్‌సిరీస్‌లు

ఈ వారం థియేటర్లలో భారీ చిత్రాలు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతుండగా, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో మాత్రం చిన్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల సందడి కనిపించనుంది. ఈసారి నేరుగా విడుదలయ్యే తెలుగు చిత్రాలు పెద్దగా లేకపోయినా, మంచి టాక్ తెచ్చుకున్న పలు డబ్బింగ్ సినిమాలు తెలుగు ప్రేక్షకులకు అందుబాటులోకి రానున్నాయి. నెట్‌ఫ్లిక్స్, సోనీ లివ్, డిస్నీ హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియో, జుజు5, సన్ నెక్స్ట్ తదితర ఓటీటీల్లో మొత్తం 18 సినిమాలు, వెబ్‌సిరీస్‌లు స్ట్రీమింగ్ కానున్నాయి. మలయాళ స్టార్ టొవినో థామస్ నటించిన పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'పల్లిచట్టంబి' ఏప్రిల్‌లో థియేటర్లలో విడుదలై మంచి స్పందన అందుకుంది. ఇప్పుడు దాదాపు మూడు నెలల తర్వాత జూలై 24 నుంచి సోని లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ఈ చిత్రం అందుబాటులోకి రానుంది





## వారిని చూసి నేర్చుకోండి .. రిలీజ్ డేట్లపై నాగార్జున సంచలన వ్యాఖ్యలు

అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్న నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన బ్లాక్‌బస్టర్ సక్సెస్ మీట్‌లో నటుడు నాగార్జున చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి. సినిమా విజయం పట్ల ఆనందం వ్యక్తం చేయడమే కాకుండా.. విడుదల తేదీలు, పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యాలపై ఆయన చేసిన సూచనలు ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముందుగా 'లెనిన్' విజయంపై స్పందించిన నాగార్జున.. ఈ తరహా విజయాన్ని అఖిల్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నాడని అన్నారు. "అభిమానుల అరుపులు, థియేటర్లలో వచ్చే స్పందన కోసం అఖిల్ ఎంతోకాలంగా వెయిట్ చేశాడు. ఈ విజయం మా కుటుంబానికి పండగలా మారింది. నాకు, చైతన్యకు, అఖిల్‌కు ఈ సక్సెస్ ఎంతో ప్రత్యేకం. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల నుంచి 'మ్యాట్నీ నుంచి అదనపు షోలు వేస్తున్నాం' అనే ఫోన్ కాల్స్ రావడం ఎంతో సంతోషంగా ఉంది.

## ఎడబాటు మిగిల్చిన వేదన

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. అజయ్‌భూపతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అశ్వనీదత్ సమర్పణలో పి.కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌ను వేగవంతం చేశారు. సోమవారం ఈ సినిమా నుంచి 'రావే చెలియా' అనే పాటను విడుదల చేశారు. జీవీ ప్రకాష్‌కుమార్ స్వరపరచిన ఈ పాటకు నాగార్జున రెడ్డి సాహిత్యాన్నందించారు. కపిల్ కపిలన్ ఆలపించారు. ప్రేమికుల జీవితాల్లో ఎడబాటు మిగిల్చిన ఆవేదనను వ్యక్తం చేస్తూ ఈ పాట సాగింది. విజువల్స్ పాటలోని ఉద్వేగాల్ని మరింత ఎలివేట్ చేసేలా ఉన్నాయి. రాషా తడాని కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ నటుడు మోహన్‌బాబు కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్.

## 'రాజు వెడ్స్ రాంబాయి' దర్శకుడి కొత్త సినిమా

'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంతో టాలెంటెడ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సాయిలు కంపాటి. ఆయన రెండో చిత్రం గురువారం సికింద్రాబాద్‌లోని గణేష్ ఆలయంలో ప్రారంభమైంది. సుమంత్‌ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర సినిమాస్ పతాకంపై పూస్కూర్ రామ్మోహన్ రావు, భరత్‌నారంగ్ నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి హీరో అడివి శేష్ క్లాప్‌నివ్వగా, ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల కెమెరా స్విచ్ఛాన్ చేశారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఇదని, ఓ చిన్న పట్టణం నేపథ్యంలో కథ నడుస్తుందని, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు లవ్‌స్టోరీ ఆకట్టుకునేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.



## హృదయాల్ని కదిలించే ప్రణయం

కిరణ్ అబ్బవరం, శ్రీగౌరిప్రియ జంటగా నటిస్తున్న ప్రేమకథా చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఎస్‌కేఎన్, సాయిరాజేష్ నిర్మాతలు. ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాల్ని పూర్తి చేసుకుంది. యు.ఏ సర్టిఫికెట్ లభించింది. ఇటీవల వచ్చిన ప్రేమకథా చిత్రాల్లో ఇది విభిన్నంగా ఉందని సెన్సార్ వారు ప్రశంసించారని, ప్రచార చిత్రాలకు కూడా అద్భుతమైన స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. చెన్నై నగర నేపథ్యంలో హృద్యమైన ప్రేమకథగా మనసుల్ని కదిలిస్తుందని దర్శకుడు తెలిపారు శ్రీగౌరిప్రియ, సిరి హన్మంతు, మహేందర్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, కథ: సాయిరాజేష్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రవి నంబూరి.





## భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ





**భీమారం(మంచిర్యాల):అర్జున్ సమాచారం, జూలై 21**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి,విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు.ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు.స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,పరిధిలోని గ్రామాల పరిస్థితులు, శాంతిభద్రతల పరిస్థితి,స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు,ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, నేరస్తుల ఇళ్లను తరచూ తనిఖీ చేయడంతో పాటు వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి,ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు, సంస్థలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## భారీగా ఢిల్లీకి చేరుకుంటున్న రైతులు

**న్యూఢిల్లీ. ప్రతినిధి ,అర్జున్ సమాచారం, జూలై 21**

దేశ రాజధాని ఢిల్లీకి రైతులు పోటెత్తారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద నిరసనకు దిగారు. ప్రతిపాదిత భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందంలో భాగంగా తక్కువ ధరకు, సబ్సిడీతో కూడిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్లను తెరవడాన్ని వ్యతిరేకిస్తూన్నారు. మంగళవారం ఉదయం శంభు బార్డర్ (పంజాబ్--హర్యానా సరిహద్దు) వద్దకు రైతులు భారీగా చేరుకున్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి రైతులను అడ్డుకుంటున్నారు.

## సిక్కింలో ఘోర ప్రమాదం

**గ్యాంగ్ టక్. అర్జున్ సమాచారం ప్రతినిధి జూలై 21.**

సిక్కిం లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నమాచిలోని హైడ్రో ప్రాజెక్టు టన్నెల్లో 27 మంది కార్మికులు చిక్కుకున్నారు. వారిని ఏడుగురు మృతి చెందారు. టన్నెల్లో పని చేస్తుండగా కొండచరియలు విరిగిపడి ప్రవేశ ద్వారం మూసుకుపోయింది. టన్నెల్ లో మీథేన్ వాయువు విడుదల కావడంతో సహాయక చర్యలకు ఇబ్బందిలు ఏర్పడ్డాయి. టన్నెల్లో చిక్కుకున్న వారిలో ఏడుగురు మృతి చెందినట్లు అధికారులు ధృవీకించారు. మిగతా కార్మికుల కోసం సహాయక చర్యలు యుద్ధప్రాతిపాదికన కొనసాగుతున్నాయి.

## వైభవంగా గోరింటాకు వేడుకలు పాలోన్న బీజేపీ నేతలు

**గోదావరిఖని :(అర్జున్ సమాచారం ప్రతినిధి జులై 21)**

శ్రీ లక్ష్మీ గణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీలో అత్యంత వైభవంగా నిర్వహించిన గోరింటాకు వేడుకలు మహిళల సందడి, సంప్రదాయ కళా వైభవంతో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి గోరింటాకు పెట్టించుకొని, వారి ఆనందోత్సాహాల్లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మహిళల చేతుల మీదుగా తరతరాలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. గోరింటాకు వంటి సాంప్రదాయ వేడుకలు మహిళల మధ్య ప్రేమ, ఆప్యాయత, ఐక్యతను పెంపొందించడమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఆధునిక జీవనశైలిలో కూడా మన సంప్రదాయాలను కాపాడుకుంటూ యువతకు వాటి గొప్పతనాన్ని పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మహిళలతో కలిసి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, సంప్రదాయ గీతాలు, వినోద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించారు. మహిళలతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికి జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వీణ, బైరి శ్రీదేవి, గడ్డం ధనశ్రీ, వంగల స్వాతి, బి. శ్రీలత, తాజంపురం సంధ్యారాణి, జక్కన రాజమణి, రమ్య, రాధిక, సాయి ప్రియ, భైరభట్ల సారథి, ఓదెల పద్మావతి, నడిపెల్లి అంజలి, కొక్కుల అనిత, దేవునూరి స్వప్నతో పాటు మార్కండేయ కాలనీకి చెందిన మహిళలు, యువతులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# చెన్నూరు నియోజకవర్గంలో గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థ..

## వరుస ఘటనలతో తల్లిదండ్రుల్లో ఆందోళన!

**అర్జున్ సమాచారం జులై 21 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**



చెన్నూరు:చెన్నూరు నియోజకవర్గంలోని గురుకులాలు, వసతి గృహాలు, నివాస పాఠశాలల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు విద్యా వ్యవస్థపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యార్థుల భద్రత, పర్యవేక్షణ, వసతుల విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్న విద్యాసంస్థల్లో చోటుచేసుకుంటున్న సంఘటనలు తల్లిదండ్రులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా బాలికల గురుకుల పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థినులు బయటకు వెళ్లిపోవడం కలకలం రేపింది. సిబ్బంది పర్యవేక్షణ లోపమే దీనికి కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వసతులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం ఇటీవల మహాత్మా జ్యోతిరావు పూలే విద్యాసంస్థ విద్యార్థులు శాసనసభ్యుడిని కలిసి తమ సమస్యలు వివరించారు. . అనంతరం సంబంధిత విద్యాసంస్థ ప్రధానాచార్యుడు, ముగ్గురు అధ్యాపకుల బదిలీ, కాపలాదారుడిని విధుల నుంచి తొలగించిన ఘటన చర్చనీయాంశమైంది. కోటపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుంచి పదిహేడేళ్ల బాలిక అదృశ్యమై మూడు రోజుల తర్వాత ఆచూకీ లభించడం తీవ్ర కలవరానికి దారి తీసింది. అదే విద్యాలయంలో చదువుతున్న దాదాపు రెండువందల మంది బాలికల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైనార్టీ నివాస పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందించిన ఘటనపై కూడా విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు నివాస పాఠశాలల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నట్లు రాష్ట్రస్థాయిలో వార్తలు వెలువడటం పరిస్థితి తీవ్రతను ప్రతిబింబిస్తోంది. మార్చి 29న చెన్నూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని వసతి గృహంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటన జరిగి పది రోజులు గడవకముందే మరో విద్యార్థిని మరుగుదొడ్డి శుభ్రపరిచే ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలవరపరిచింది. చెన్నూరు మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహంలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో దాడికి పాల్పడిన ఏడుగురు విద్యార్థులపై కేసులు నమోదు చేయడం మరో సంఘటనగా నిలిచింది. ఇలా వరుస ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో విద్యార్థుల ప్రాణ భద్రత, విద్యా ప్రమాణాలు, పర్యవేక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన వారిపై చర్యలు తీసుకోవడం కంటే విద్యాసంస్థల్లో నెలకొన్న లోపాలను సరిదిద్ది విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..

# సింగరేణిలో అద్దె వాహనాల జోరు..హోరు

## పనితీరుపా పలు విమర్శలు

**భద్రాద్రి(అర్జున్ సమాచారం ప్రతినిధి.)జులై 21.**



మణుగూరు ఏరియా సింగరేణి జీఎం కార్యాలయంలో అద్దె వాహనాల నిర్వహణపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్మిక చట్టాలు, సింగరేణి నిబంధనలను పక్కనపెట్టి అద్దె వాహనాల నిర్వహణ సాగుతోందని, డ్రైవర్లతో శ్రమ దోపిడీ చేయడంతో పాటు పీఎఫ్ చెల్లింపుల్లోనూ అవకతవకలు జరుగుతున్నాయని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం ఏరియా కార్మిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వాహన టెండర్ నిబంధనలకు విరుద్ధంగా అద్దె వాహనాల నిర్వహణ జరుగుతోందని, వాహనం నడిపేది ఒకరైతే పీఎఫ్ మాత్రం మరొకరి పేరుపై జమ అవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వాస్తవంగా విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి చట్టబద్ధమైన హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తమవుతోంది. కార్మికుల ఆరోపణల ప్రకారం, రోజుకు 16 గంటలు నడిచే వాహనాలకు ఒకే డ్రైవర్ ను, 24 గంటలు నడిచే వాహనాలకు ఇద్దరు డ్రైవర్లతోనే విధులు నిర్వహింపజేస్తున్నారని చెబుతున్నారు. నిబంధనల ప్రకారం అవసరమైన సంఖ్యలో డ్రైవర్లను నియమించాల్సి ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అయితే బిల్లుల్లో మాత్రం ముగ్గురు డ్రైవర్ల పేర్లు చూపిస్తూ చెల్లింపులు జరుగుతున్నాయని, వాస్తవంగా పని చేసే డ్రైవర్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం వెనుక జీఎం కార్యాలయంలోని ఓ ఉద్యోగి కీలకంగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. వాహనాల బిల్లుల చెల్లింపులు, కాంట్రాక్టర్లతో సమన్వయం లో సదరు ఉద్యోగి ప్రభావం ఉందని కార్మికులు ఆరోపిస్తున్నారు. వాహన యజమానుల నుండి నెలవారీగా భారీగా నజరానలు పొందుతున్నారనే చర్చ జోరుగా సాగుతుంది. వాహన యజమానులతో కలిసి సదరు ఉద్యోగి నెలవారి బిల్లుల చెల్లింపులో చేతివాటం ప్రదర్శిస్తూ, కార్యాలయ సమయం ముగిసిన కూడా అదే అద్దె వాహనాలలో తిరుగుతూ వాహన యజమానులతో కలిసి పార్టీలతో పబ్బంగడుపుతున్నారని విమర్శలు సైతం వినిపిస్తున్నాయి

# మంథనిలో వైభవంగా ఆషాఢ బోనాల మహోత్సవం

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు, కాకతీయ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జులై 21:**



ఆషాఢ మాసం తొలి మంగళవారాన్ని పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాన్ని మంథని పట్టణంలో కాకతీయ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి తొలి బోనాలను సమర్పించారు.డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్, మండల కన్వీనర్ సంతోష్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మెడగొని రాజమౌళి గౌడ్ పర్యవేక్షణలో, కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రదీప్ రెడ్డి సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్ క్లబ్ కార్యాలయం నుంచి మారగొని సంధ్య శంకర్ గౌడ్ బోనం ఎత్తుకుని శోభాయాత్రగా బయలుదేరగా, ముందుగా మంత్రపురి రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి చేరుకున్నారు.డప్పు వాయిద్యాలు, "జై ఎల్లమ్మ" నినాదాల మధ్య సాగిన శోభాయాత్రలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు, కాకతీయ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.ఆలయంలో అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ వేదమంత్రోచ్చరణల నడుమ అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.ఈ సందర్భంగా క్లబ్ నాయకులు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం అమ్మవారికి కృతజ్ఞతగా బోనాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో సంప్రదాయాల పట్ల అవగాహన, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎగోలపు సంతోష్ కుమార్ గౌడ్, కోశాధికారి కాసర్ల శంకర్, సభ్యులు మాదేశి శ్రావణ్ కుమార్, కాశీపేట శ్రీకాంత్, ఎండీ సుభాన్, మంథని లక్ష్మణ్, రావుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున ఖర్గే పుట్టినరోజు సందర్బంగా

**జగిత్యాల ప్రతినిధి ::అరుజున్ సమాచారం జులై 21::**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్య సభ ప్రతి పక్ష నాయకులు మల్లికార్జున ఖర్గే పుట్టిన రోజు సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాని శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ గారు,పట్టణ నాయకులు,కౌన్సిలర్ లు తదితరులు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.